యూనిట్ 3

# 13. సర్కస్‌కుక్క

మా కుక్క పేరు టామీ. చాలా అల్లరి చేస్తుంది. ఒకరోజున దాన్ని నేను సర్కస్‌కు తీసుకువెళ్లాను. అది అక్కడ ఒక రింగులోంచి పిల్లి దూకడం చూసింది. తనలాంటి కుక్క ముందుకాళ్ళు పైకి పెట్టి వెనుక రెండు కాళ్ళతో నడవడం చూసింది. ఇంకో కుక్క, పిల్లిమొగ్గలు వేయడం చూసింది. టామీకి సర్కస్ భలే నచ్చింది.

ఇద్దరమూ ఇంటికి వచ్చాం. టామీకి ఆ సర్కస్‌కుక్క చేసిన పిల్లిమొగ్గలు జ్ఞాపకం వచ్చాయనుకుంటా. అది కూడా పిల్లిమొగ్గలు వేయడం మొదలెట్టింది. ఒక పిల్లిమొగ్గ వేయగానే జారి, పక్కనే ఉన్న గాజుజగ్గుమీద పడింది. నీళ్ళజగ్గు భళ్ళున కింద పడి పగిలి ముక్కలైంది. టామీకి చాలా భయమేసింది. అరే, ఇలా ఇంట్లో కాకుండా బయటైతే బాగుంటుందని అనుకుంది. వెంటనే బయటికి వెళ్లింది. నేనూ తనతో బయటికి వెళ్లా. బయటికి వెళ్ళిన వెంటనే టామీ మళ్ళీ పిల్లిమొగ్గలువేసింది. ఈసారి ఫరవాలేదు కొంచెం వేయగలిగింది. టామీకి ఎక్కడలేని ఆనందం కలిగింది. అలా పల్టీలు కొడుతూ ఉల్లాసంగా ఎగురుతూ ఆనందంగా తోక ఊపింది. నేను ఆనందంతో చప్పట్లు కొట్టాను.

© SCERT not to be republished



 ఇవి చేయండి 

## I వినండి - మాట్లాడండి











(అ) చిత్రాన్ని చూడండి. ఏం జరుగుతూందో చెప్పండి.

(ఆ) నీకు కుక్కపిల్ల దొరికితే ఏం చేస్తావు?

(ఇ) మీరు చూసిన సర్కస్‌ను గురించి చెప్పండి.

(ఈ) కింది చిత్రాలు చూడండి. చిత్రాల గురించి మాట్లాడండి.

| | | | |
|---|---|---|---|
|  |  |  |  |
| కుక్క | మొక్క | చిక్కుడు | చెరుకు ముక్క |
|  |  |  |   |
| మొగ్గలు | జగ్గు | మగ్గు | అగ్గిపెట్టె |
|  |  |  |  |
| పిల్లి | బల్లి | బల్ల | జల్లెడ |
|  |  |  |  |
| కళ్ళు | కాళ్ళు | గొళ్ళెం | పళ్ళెం |

© SCERT not to be republished

## II చదవండి




(అ) కింది పదాలను చదవండి.

| | | | |
|---|---|---|---|
| అక్క | చక్కెర | మొగ్గ | జగ్గు |
| ముక్క | చెక్కు | బుగ్గ | సిగ్గు |
| కుక్క | ముక్కు | రగ్గు | అగ్గి |
| నక్క | తొక్క | దగ్గు | బుగ్గి |
| రెక్క | రొక్కం | మగ్గు | గుగ్గిలం |
| చెక్క | చిక్కుడు | నిగ్గు | పగ్గం |

| | | | | |
|---|---|---|---|---|
| బల్ల | మల్లె | జల్లెడ | కళ్ళు | కుళ్ళు |
| పుల్ల | పల్లె | చెల్లెలు | కాళ్ళు | గూళ్ళు |
| బల్లి | ముల్లు | మల్లెలు | బళ్ళు | పెళ్ళి |
| పిల్లి | తెల్లని | పల్లీలు | పళ్ళు | కిళ్ళీ |
| తల్లి | ఎల్లలు | చిల్లులు | గుళ్ళు | రోళ్ళు |
| చెల్లి | అల్లరి | హరివిల్లు | | |

© SCERT not to be republished

(ఆ) కింది వాక్యాలను చదవండి.



జయంతి ముగ్గులు పెట్టింది.

రాధచెల్లి పెళ్ళి పల్లెలో జరుగుతుంది.

మల్లేశ్ కాలికి ముల్లు గుచ్చుకుంది.

రవి వాళ్ళ పెరట్లో చాలా చిక్కుడుకాయలు కాశాయి.

దగ్గగా దగ్గగా జగ్గయ్య తాత కళ్ళలో నీళ్ళు వచ్చాయి.

(ఇ) పాఠంలోని ్క, ్గ, ్ల, ్ళ ఒత్తులున్న అక్షరాలు గల పదాలకు సున్న చుట్టండి.

## III రాయండి



(అ) కింది ఒత్తు అక్షరాల గుణింతాలను రాయండి. చదవండి.

| | ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క | క | కా | కి | కీ | కు | కూ | కె | కే | కై | కొ | కో | కౌ | కం |
| క | క్క | క్కా | | | | | | | | | | | |
| గ | గ | గా | గి | గీ | గు | గూ | గె | గే | గై | గొ | గో | గౌ | గం |
| గ | గ్గ | గ్గా | | | | | | | | | | | |
| ల | ల | లా | లి | లీ | లు | లూ | లె | లే | లై | లొ | లో | లౌ | లం |
| ల | ల్ల | | | | | | | | | | | | |
| ళ | ళ | ళా | ళి | ళీ | ళు | ళూ | ళె | ళే | ళై | ళొ | ళో | ళౌ | ళం |
| ళ | ళ్ళ | | | | | | | | | | | | |

© SCERT not to be republished

(ఆ) కింది పదాలకు సరైన ఒత్తునుంచి చదవండి. రాయండి.

ఉదా: అగిపుల – అగ్గిపుల్ల

బొగులబుట –

అలరిపిలి –

కాటుకకళు –

టకరినక –

చకనిముగు –

నలనిరగు –

(ఇ) కింది పదాలలో గీతగీసిన అక్షరాల తేడాను గమనించండి. చదవండి.

ఉదా: చిటా – చిట్కా   దుర – దుర్గ   వడు – వడ్లు

(ఈ) కింది పదాలను చదవండి.

నమస్కారం దర్గా వడ్లు గుడ్లగూబ స్కౌటు మార్గం

కార్లు మాట్లాడటం వీడ్కోలు వర్గం అట్లు నోట్లు

| | | | |
|---|---|---|---|
| ఖడ్గమృగం | అసెంబ్లీ | మర్కటం | దుర్గుణం |
| ఎడ్లబండి | గోల్కొండ | అనర్గళం | ఆంగ్లేయులు |
| జట్కాబండి | మార్గశిరం | ఇంగ్లాండు | ఆంగ్లం |

**(ఉ) కింది వాక్యాలలో మాటలకు ఒత్తులు లోపించాయి. సరైనచోట ఒత్తులను చేర్చి చదవండి. రాయండి.**

1. దుర జటాబండి ఎకి నలొండ వెళింది.
2. నీరజ చాలా అలరి పిల.
3. ఏదైనా విషయం గురించి బాగా తెలిసినపుడు అనరళంగా మాటాడగలం.
4. టకరినక ఎకడ. అదిగో ఈ మారంగుండా పోయింది.

## IV సృజనాత్మక వ్యక్తీకరణ



**(అ) కింది బొమ్మను చూడండి. మీరు గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.**



## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



**(అ) కింది పదాలను చదవండి. ఇలా ప్రాసపదాలను ఇతర భాషల్లో చెప్పండి. రాయండి.**

| | |
|---|---|
| బల్లి | పిల్లి |
| చెల్లి | తల్లి |



## నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | పాఠంలోని చిత్రం గురించి మాట్లాడగలను. కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠాన్ని ధారాళంగా చదవగలను. ్ద, ్గ, ్జ, ్డ, ్ళ ఒత్తులున్న అక్షరాలు గల పదాలను పాఠంలో గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | ్ద, ్గ, ్జ, ్డ, ్ళ ఒత్తులున్న అక్షరాలు గల పదాలను, చిన్న చిన్న వాక్యాలను చదవగలను, రాయగలను. | ఔను / కాదు |
| 4. | ్ద, ్గ, ్జ, ్డ, ్ళ ఒత్తులున్న అక్షరాలు గల పదాలను చిన్న చిన్న వాక్యాలను చూడకుండా రాయగలను. | ఔను / కాదు |
| 5. | బొమ్మ గీసి రంగులు వేసి దాని పేరు రాయగలను. | ఔను / కాదు |

© SCERT not to be republished